
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 233 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.20.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# ప్రపంచ సినిమాకి హైదరాబాద్ వేదిక కావాలి



హైదరాబాద్ .అమృత్ తెలంగాణ: 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డులను ఇవ్వడం మా ప్రభుత్వం బాధ్యతగా భావించింది. హైదరాబాద్ అంటే కేవలం ఐటీ హబ్, ఫార్మా, హైదరాబాద్ బిర్యానీ మాత్రమే కాదు.. ఇదొక సినిమా హబ్‌కు కేరాఫ్' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉగాదిని పురస్కరించుకుని తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం గురువారం సాయంత్రం వైభవంగా జరిగింది. మాదాపూర్ హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ ఈ వేడుకకు వేదికైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 'హైదరాబాద్‌కు చార్మినార్‌కి ఉన్న చార్ మినార్స్ లాగా ఎన్టీఆర్, ఏఎన్నార్, రామా నాయుడు, కృష్ణ నలుగురు సినీ పరిశ్రమను చెన్నై నుంచి హైదరాబాద్‌కి తరలించి, ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. రామోజీ రావు ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశారు.

ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికుల కోసం తన సొంత స్థలాన్ని ఇచ్చి ఆదుకున్నారు. ఆనాడు సినీ రంగంలో ఏ సమస్య వచ్చినా ముందుండే దాసరి నారాయణ రావుని స్మరించుకోవాల్సినా అవసరం ఉంది. హైదరాబాద్‌ను గ్లోబల్ సినీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ తమ సంస్థను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే హైదరాబాద్‌కు హాలీవుడ్ వచ్చినట్టే. గద్దర్ ఒక చైతన్యం... ఒక స్ఫూర్తి. తన పాటతో వేలాది మందిలో చైతన్యం తీసుకువచ్చిన ఆయన పేరుతో ఈ అవార్డులు ఇవ్వడం సంతోషం. సినిమా అనేది మోస్ట్ పవర్ ఫుల్ వెపన్. సమాజాన్ని చైతన్యపరిచేందుకు సినిమాను సాధనంగా ఉపయోగించుకోవాలి. సామాజిక బాధ్యతను గుర్తెరిగి గద్దర్ స్ఫూర్తితో సామాజిక సమస్యలను పరిష్కారానికి సినిమా ద్వారా సందేశం అందించాలి' అని తెలిపారు.

తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి సిహెచ్ ప్రియాంక మాట్లాడుతూ, 'ఇది కేవలం అవార్డుల ప్రదానోత్సవం మాత్రమే కాకుండా తెలంగాణ సృజనాత్మకతకి, ప్రతిభకి, సాంస్కృతిక విలువలకు గొప్ప వేదిక. ఈ అవార్డుల ఎంపిక ఎంతో నిస్పక్షపాతంగా జరిగింది. ఉగాది పర్వదినాన నిర్వహిస్తున్న ఈ అవార్డుల వేడుక ప్రతి ఏటా ఓ సంప్రదాయంగా ఉండాలని ప్రభుత్వం భావించింది. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. అలాగే హైదరాబాద్‌ని గ్లోబల్ ఫిల్మ్ హబ్ చేయాలనేది మన ప్రభుత్వ సంకల్పం. దీని ద్వారా యువ ప్రతిభకు, సాంకేతిక నిపుణులకు మరిన్ని అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది' అని అన్నారు.

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, కథానాయకుడు చిరంజీవి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎం ప్రియాంక, టూరిజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు జ్యోతి ప్రజ్వలనతో గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం గద్దర్ ఫిల్మ్ అవార్డుల విశేషాలను తెలియజేసే ప్రత్యేక సంచికను టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు ఆవిష్కరించారు. అవార్డులను ఎంపిక చేసిన ఫీచర్ జ్యూరీ చైర్మన్ సంగీత దర్శకుడు మణిశర్మను దిల్‌రాజు గోల్డ్ మొమెంట్‌తోపాటు ప్రశంసా పత్రంతో సత్కరించారు. అలాగే రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని కూడా అందజేశారు. ఫీచర్ ఫిల్మ్ జ్యూరీ సభ్యులను కూడా గోల్డ్ మొమెంట్‌తోపాటు ప్రశంసా పత్రంతో సన్మానించారు. వీరికి లక్ష రూపాయల నగదు బహుమతిని అందించారు. వీరితోపాటు ఇతర విభాగాల జ్యూరీ చైర్మన్లతోపాటు సభ్యులకు కూడా గోల్డ్ మొమెంట్‌లను అందజేశారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 'తెలుగు సినిమా కేవలం మన రాష్ట్రానికే పరిమితం కాకుండా యావత్ దేశానికే తలమానికంగా ఎదగాలనే సంకల్పంతో, పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అవార్డులను అందజేస్తున్నారు. గత ప్రభుత్వ హయంలో పది సంవత్సరాలు ఎటువంటి అవార్డులు లేవు. అలాంటి అవార్డులను తిరిగి ప్రవేశపెట్టి, దిగ్విజయంగా అందజేస్తూ దేశానికే కాదు ప్రపంచానికి పరిచయం చేశారు. నేడు తెలుగు సినిమా పరిధులు దాటి హాలీవుడ్‌స్థాయికి వెళ్ళింది. సినిమా అంటే కేవలం కళలల కోసం కాదు.. ప్రజల కోసం అని నిరూపించిన అనేక సినిమాలు వచ్చాయి. కేవలం సందేశాత్మక చిత్రాలుగానే కాకుండా వినోదాన్ని అందజేస్తూ కమర్షియల్‌గా మంచి విజయాలు సాధించిన సినిమాలూ ఉన్నాయి.

సత్యహరిచంద్ర, కన్యాశుల్కం, మరో ప్రపంచం, రోజులు మారాయి, కాలం మారింది, దానవీర శూరకర్ణ వంటి తదితర ఎన్నో సినిమాలు ప్రేక్షకులను అలరిస్తూనే, సమాజానికి మంచి మంచి సందేశాలను అందించాయి. అంతేకాదు సమాజ మార్పు కోసం కూడా నాంది పలికాయి. వ్యక్తిగా కాకుండా ఓ వ్యవస్థగా తెలంగాణ ఆటని, పాటని, ఆత్మని సందేశాత్మకంగా ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మనిషి గద్దర్ పేరుమీద ఈ అవార్డులను అందజేయటం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన పేరుతో ఈ అవార్డులను అందజేస్తున్న మా ప్రభుత్వ ఆలోచనా విధానం ఏమిటో ప్రజలకు వేరే చెప్పక్కర్లేదు' అని అన్నారు.

రష్మిక మందన్న మాట్లాడుతూ, 'ది గర్ల్ ఫ్రెండ్' లాంటి సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు, అవార్డులతో ప్రోత్సహించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు' అని అన్నారు. హీరో నాగచైతన్య మాట్లాడుతూ,'నా కెరీర్‌లో ఇది బెస్ట్ మూమెంట్. ఇన్నేళ్ళ కెరీర్‌లో కొన్ని సినిమాలు వర్కవుట్ అయ్యాయి.కొన్ని కాలేదు. అయితే 'తండేల్' మాత్రం ఈ స్టేజ్ మీద నిలబెట్టింది. ఇలాంటి అవార్డులు మాలాంటి వారికి మరింత స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని అందిస్తాయి' అని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి మల్లు విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, టూరిజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగార్జున, రితేష్ దేవ్‌ముఖ్, జెనీలియా, ఖుష్బూ, రామ్‌చరణ్ చేతుల మీదుగా విజేతలు అవార్డులను అందుకున్నారు.

'ఎక్కడైతే కళలు, కళాకారులు గౌరవించబడతారో ఆ రాజ్యం, దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే నానుడిలోని ఆంతర్యాన్ని మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాగా గ్రహించారు. సినిమా తాలుకా ప్రభావం, ప్రతాపం ఏంటో ఆయన గ్రహించి, ఎంతో పట్టుదలగా ఈ అవార్డులను అందజేశారు. రాబోయే కాలంలో హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా తయారు చేయాలన్నది ఆయన లక్ష్యం. అంతేకాదు ఇండియన్ సినిమా అంటే హైదరాబాదే గుర్తుకు రావాలన్నది ఆయన ధ్యేయం. దీన్ని వల్ల ఉపాధి పెరిగి రాష్ట్ర రెవిన్యూతోపాటు జీడీపీలోనూ పెరుగుదల ఉంటుంది. ఈ అవార్డుల తీరుని చూస్తుంటే సీనియర్లను గౌరవిస్తూ, యువతను ప్రోత్సహిస్తోంది. ఇలాంటి అరుదైన అవకాశాన్ని కల్పించిన జ్యూరీ సభ్యులకు అభినందనలు. ఈ అవార్డులను స్ఫూర్తిగా తీసుకుని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సినిమాలకు ప్రోత్సహం కల్పించాలని కోరుకుంటున్నాను'. -- చిరంజీవి

## నా పోరాటం ముగ్గురిపైనే.. కవిత సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తన రాజకీయ అజెండాను స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. తన పోరాటం ఎవరితోనో కాదని.. "డాడీ (కేసీఆర్), మోడీ (పీఎం నరేంద్ర మోడీ), చిన్నమోడీ (కేటీఆర్)" లపైనేనని ఆమె సంచలన ప్రకటన చేశారు. బీఆర్ఎస్ పార్టీతో తనకు ఉన్న అంతర్గత విభేదాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నట్టు కవిత మండిపడ్డారు. తన రాజకీయ ప్రయాణం స్వతంత్రంగా ఉంటుందని, ఎవరికీ అడ్వాంటేజ్‌గా మారబోనని ఆమె స్పష్టం చేశారు. "మంచి ముహూర్తం చూసుకుని పార్టీని ప్రారంభిస్తా.. అప్పుడే నా లక్ష్యాలను ప్రజల ముందు ఉంచుతాను" అని ఆమె అన్నారు.

## 22న రైతు భరోసా నిధులు విడుదల



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని రైతులకు ఈ నెల 22న రైతు భరోసా నిధులను విడుదల చేస్తామనీ, ఆ కార్యక్రమానికి సీఎం, డిప్యూటీ సీఎం హాజరవుతారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు మరింత ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న "ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు" కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కలను గురువారం హైదరాబాద్‌లో కలిసి ఆయన ఆహ్వానించారు. 19 నుంచి 22 వరకు నాలుగు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ రైతు ఉత్సవాలు వ్యవసాయ రంగంలో ప్రభుత్వ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఉంటాయని తుమ్మల పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, పంటల ఉత్పత్తి పెంపు వంటి అంశాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయడం ద్వారా వ్యవసాయ పెట్టుబడులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. నాలుగు రోజులు పాటు ప్రతి జిల్లాలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రదర్శనలు, శిక్షణా శిబిరాలు, సాంకేతిక పరిజ్ఞానం ప్రదర్శనలు, విజయవంతమైన రైతుల అనుభవాలు పంచుకునే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆధునిక వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్, పంటల వైవిధ్యీకరణ, మార్కెట్ అవకాశాలపై ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. రైతుల ఆదాయం పెంపు, సాగు వ్యయాల తగ్గింపు, పంటలకు గిట్టుబాటు ధర కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకుందని వివరించారు.

## 61శాతం మాయమైన చెరువులు




హైదరాబాద్ .అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లో నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యల్లో హైడ్రా మరింత దూకుడు పెంచింది. ప్రముఖ నాయకులు, సినీహీరోలు, బిల్డర్లు, పలుకుబడివున్న బడా నేతలు అనే తేడా లేకుండా హైడ్రా తన పనిని చేసుకుంటూ పోతోంది. చెరువుల ఆక్రమణలు, ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు, లేఔట్లు వేసినా భారీ పోలీస్ బందోబస్తుల మధ్య జేసీబీలతో కూల్చేస్తున్నారు. ఊహించిన దానికంటే హైడ్రాకు స్థానికులు, బాధితుల నుంచి మద్దతు లభిస్తోందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను విస్తరించాలని జిల్లాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలు.. బయటకు వెళ్లని వరద నీరు

ఎన్ని చర్యలు చేపట్టినా నగరంలో జోరుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తూనే ఉన్నాయి. కబ్జాల కారణంగా గ్రేటర్ పరిధిలో ఉన్న గొలుసుకట్టు చెరువులు చాలా వేరకు వాటి విస్తీర్ణాన్ని కోల్పోయాయి. పార్కులు, ఖాళీ స్థలాలు, గుట్టలు, నాలాలు, చివరికి ఆలయాలు కబ్జాకు గురవుతున్నాయి. ఈ క్రమంలో వరద నీరు బయటకు పోయేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఈ విషయం చాలా సర్వేల్లో తేలింది. నగరంలో 9వేల కిలో మీటర్ల రోడ్లలో 5వేల కిలో మీటర్ల ప్రధాన రోడ్లుండగా, దాదాపు 10వేల కిలో మీటర్ల మేర వర్షం నీటి డ్రైన్లు అవసరం ఉంది.

కానీ గ్రేటర్‌లో కేవలం వెయ్యి కిలో మీటర్లే వర్షం నీటి డ్రైన్లున్నాయి. ఒక వైపు కబ్జాలు.. మరో వైపు రోడ్లను విస్తరిస్తున్న క్రమంలో డ్రెయిన్ వాటర్ లైన్లు కనిపించకుండా పోతున్నాయి. దీనికితోడు అభివృద్ధి పేరుతో అపార్ట్‌మెంట్లు, కాంప్లెక్స్‌లు, మల్టీప్లెక్స్‌లు షాపింగ్ మాల్స్ ఇలా తదితర వాణిజ్య వ్యాపార భవంతులు వెలుస్తుండటంతో చినుకు పడితే సిటీలోని రోడ్లన్నీ చెరువులుగా మారుతున్నాయి. కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయి. ఈ క్రమంలో వరదలు ముంచెత్తని నగరమే లక్ష్యంగా హైడ్రా చర్యలు తీసుకుంటోంది.

50ఏండ్లలో 6.2 రెట్లు పెరిగిన జనాభా

పట్టణీకరణ శరవేగంగా పెరుగుతోంది. హైదరాబాద్‌లో 1975 నుంచి ఇప్పటి వరకు చూసుకుంటూ 6.2 రెట్లు జనాభా పెరిగింది. సహజ వనరులు మాత్రం తగ్గిపోతున్నాయి. 1975 -- 2024 సంవత్సరాల మధ్య నగరంలో ఉన్న చెరువుల్లో 61 శాతం మాయమయ్యాయని ఎన్.ఆర్.ఎస్.సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) డేటా చెబుతోంది. ఈ క్రమంలో చెరువులు, కుంటలు, కాలువలను పునరుద్ధరించుకోవాల్సిన అవసరాన్ని హైడ్రా గుర్తించింది. ఇందులో భాగంగానే నగరంలో గొలుసుకట్టు చెరువులతోపాటు వాటిని అనుసంధానం చేసే వరద కాలువల పునరుద్ధరణపై హైడ్రా చర్యలు చేపట్టింది.

బఫర్ జోన్‌పై అవగాహన

ఇప్పటికైనా మేల్కోకపోతే ఉన్న చెరువులు కూడా మాయమై.. వరద నీరు ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికే నగరంలో 30 వేల నాలాలు ఆక్రమణలకు గురైనట్టు హైడ్రా గుర్తించింది. జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్ శాఖలకు చెందిన చట్టాలను హైడ్రాకు అప్పగించడం ద్వారా ఆక్రమణలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకుంటున్నారు. నగరంలో 24 చెరువుల పునరుద్ధరణను చేపట్టిన హైడ్రా, ఇప్పటికే 3 చెరువులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇదిలావుండగా చెరువులు, కాలువలు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ అంటే నగర ప్రజలకు స్పష్టమైన అవగాహన తీసుకొచ్చారు. దాంతో నిర్మాణ సంస్థలతోపాటు ఇల్లు కొనాలనుకునేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## ఇంధన కేంద్రాలే టార్గెట్



హైదరాబాద్ .అమృత్ తెలంగాణ: యుద్ధోన్మాదంతో తమ నేతలు, సైనికాధికారులతో పాటు సామాన్య ప్రజానీకాన్ని... చివరికి ఏ పాపం ఎరుగని చిన్నారులను పొట్టన పెట్టుకుంటున్న అమెరికా, ఇజ్రాయిల్ దేశాలపై ప్రతీకారేచ్ఛతో ఇరాన్ రగిలిపోతోంది. ఇరాన్– ఖతార్ మధ్య విస్తరించి, ప్రపంచంలోనే అతి పెద్ద సహజ వాయువు నిక్షేపంగా కొనసాగుతున్న సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయిల్ జరిపిన దాడితో మండిపడిన ఇరాన్ గురువారం అనేక గల్ఫ్ దేశాలలోని ఇంధన కేంద్రాలపై పెద్ద ఎత్తున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.

దీంతో తీవ్ర భయాందోళనలకు గురైన ఖతార్, అజర్‌బైజాన్, బహ్రైన్, ఈజిప్ట్, జోర్డాన్, కువైట్, లెబనాన్, పాకిస్తాన్, సౌదీ అరేబియా, సిరియా, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) విదేశాంగ మంత్రులు రియాద్‌లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. దాడులను వెంటనే నిలిపివేయాలని ఇరాన్‌ను కోరారు. హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల ప్రయాణానికి వీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. లెబనాన్‌పై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కూడా వారు ఖండించారు. లెబనాన్ భద్రత, సుస్థిరత, ప్రాదేశిక సమగ్రతకు మద్దతు తెలిపారు.

దాడులతో గల్ఫ్ విలవిల

గల్ఫ్ దేశాలలోని చమురు స్థావరాలు, అమెరికా ఆస్తులపై ఇరాన్ గురువారం దాడులు జరిపింది. ఖతార్‌లోని రాస్ లాఫన్ గ్యాస్ క్షేత్రంపై ఇరాన్ క్షిపణులు దాడి చేసి తీవ్రంగా నష్టపరిచాయి. ఆ ప్రదేశంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ప్రపంచంలోని అతి పెద్ద చమురు క్షేత్రాలలో ఇది ఒకటి. ప్రపంచ ఇంధన మార్కెట్లకు సహజ వాయువును సరఫరా చేయడంలో ఖతార్ కీలక పాత్ర పోషిస్తోంది. రాస్ లాఫన్‌పై జరిగిన దాడిని ఖతార్ ఎమిర్ షేక్ తమిమ్ బిన్ హామద్ అల్ థానీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ తీవ్రంగా ఖండించారు. దాడి నేపథ్యంలో తమ దేశంలోని ఇరాన్ రాయబార కార్యాలయ సిబ్బందిలో కొందరిని ఖతార్ బహిష్కరించింది.


కాగా యూఏఈలోని హబ్‌షాన్ గ్యాస్ కేంద్రం పైన, బాబ్ క్షేత్రం పైన కూడా ఇరాన్ దాడి చేసింది. రియాద్, తూర్పు రాష్ట్రాలపై ఇరాన్ ప్రయోగించిన ఎనిమిది డ్రోన్లను అడ్డుకొని ధ్వంసం చేశామని సౌదీ అరేబియా తెలిపింది. దక్షిణ ఇరాక్‌లో కువైట్ సరిహద్దున ఉన్న ఉమ్ ఖసర్ నౌకా స్థావరంలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటుపై డ్రోన్ పడడడంతో మంటలు చెలరేగాయి.

# సిసి రోడ్డు నిర్మాణం కొరకు నిధుల మంజూరు..

## ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన మాజీ . ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి.........



అబ్దుల్లాపూర్ సర్పంచ్ జయలలిత భోజన్నకు సి సి రోడ్డు నిర్మాణ ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



కుబీర్ మండలంలోని పాంగ్ర సవునా గ్రామాలకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసిన మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి,

నిర్మల్ జిల్లా లోకేశ్వరం కుబీర్, మార్చ్ 19 అమృత్ తెలంగాణ లోకేశ్వరం కుబీర్ మండలలోని అబ్దుల్లాపూర్, పాంగ్ర సావున గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం యొక్క ప్రొసీండింగ్ కాపీలను అందచేయటం జరిగింది . నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కు ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ విట్టల్ రెడ్డి,కిలి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జయలలిత భోజన్న, తోట గంగాధర్, హన్మాండ్లు, సాయన్న, గంగాధర్, సుధాకర్, రాజేశ్వర్, సాయినాథ్, ముత్యం, మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డలకు సన్మానం...

## నిర్మల్ మున్నూరు యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం........



మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులను సన్మానించిన యువజన సంఘం

నిర్మల్ జిల్లా మార్చ్ 19 అమృత్ తెలంగాణ నిర్మల్ పుర ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డలకు. మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది మున్నూరు కాపులు ఐక్యతగా ఉంటూ, అందరి మన్ననలు పొందుతూ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మున్నూరు కాపు ముద్దుబిడ్డలైన నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మరియు కౌన్సిలర్లను యువజన సంఘం తరపున శాలువాలతో సత్కరించి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.... ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంట రాకేష్ , వద్నం నరేందర్, ఆరే చిరంజీవి. ఆకుల ప్రవీణ్. ఆడప నవీన్. ఇప శేఖర్ పూదరి శివ. జప సందీప్ మరియు కార్యనిర్వాక సభ్యులు. సంగ సభ్యులు పాల్గొనడం జరిగింది



నిర్మల్ యువజన సంఘం నిర్వహించిన సన్మాన సభలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి,

# అన్ని వర్గాల వారిని ఆదరిద్దాం

## అందరి మన్ననలు పొందుదాం.....నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి



ఉగాది పండగ పురస్కరించుకొని పురోహితుణ్ణి సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ దంపతులు అప్పల కావ్య గణేష్ చక్రవర్తి



ప్రజా ప్రతినిధులకు మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్ జిల్లా మార్చ్ 19 అమృత్ తెలంగాణ తెలుగు నూతన సవత్సర ఉగాది పండగ పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్నూకాపు మిత్ర మండలి 25వ వార్షికోత్సవంలో భాగంగా మున్నూరుకాపు కన్వీన్షన్ హాల్లో నియోజకవర్గంలోని మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సమ్మేళనం, సన్మాన సభ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్, సర్పంచ్ లకు శాలువాలతో సత్కరించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పల గణేష్ చక్రవర్తి, మాట్లాడుతూ కేవలం ఒక సామాజిక వర్గం ఐక్యత వల్ల రాజకీయంగా ఎదగడం చాలా కష్టమైన పని మనమంతా అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని, ప్రతి ఒక్క సామాజిక వర్గానికి గౌరవమిచ్చి ముందుకు వెళ్ళినప్పుడే రాజకీయంగ ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. ప్రతి సామాజిక వర్గానికి ఓ కుల వృత్తి ఉంటుందని, వారి తోపాటు వారి వృత్తిని ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. కనుక అన్ని వర్గాల వారికి ఆదరణ, గౌరవం ఇవ్వడంలో మున్నూరు కాపులు ముందువరసలో ఉండే విధంగా పేరు తెచ్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అప్పాల మహేష్, ప్రధాన కార్యదర్శి గంగ్రత్ రమేష్, ఉపాధ్యక్షులు నలిమెలి పోశెట్టి, అయ్యన్నగారి శ్రీనివాస్, కోశాధికారి అదుముల్ల శ్రీనివాస్, ఉప కోశాధికారి అదుముల్ల నరేందర్, ఒడ్నం నరేందర్, కూన చంద్రకాంత్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మున్నూరు కాపు ప్రజా ప్రతినిధుల కు ఆత్మీయ సమ్మేళన సన్మాన సభ కార్యక్రమం నిర్వహించిన మున్నూరు కాపు సంఘ సభ్యులు

# ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్న జిల్లా కలెక్టర్ -- జిల్లా ఎస్పీ



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఇద్దరు కలిసి,ఒకరినొకరు ఉగాది పచ్చడి తినిపించుకుని ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు కూడా,జిల్లా ప్రజలకు శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తు అందరూ కూడా సుఖ శాంతులతో ఆరోగ్యంగా, శాంతి, సమృద్ధితో ఉండాలని ఆకాంక్షించారు.

# అడెల్లిఆలయంలో ఘనంగా మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి.......



మాజీ జెడ్పిటిసి జన్మదిన వేడుకల్లో మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కేకు తినిపిస్తున్న దృశ్యం




అడెల్లి ఆలయంలో మాజీ మంత్రి ఉగాది కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మార్చ్ 19 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం ( ఉగాది ) రోజున సారంగాపూర్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జన్మదిన వేడుకలు సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోళ్ళ ఇంద్రకరణ్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా పరాభవ ఉగాది సందర్భంగా అడెల్లి దేవాలయం లో మాజీ మంత్రి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లో ల మురళీధర్ రెడ్డి, అల్లోల సురేందర్ రెడ్డి, అడెల్లి పోచమ్మ చైర్మన్ సింగం భోజ గౌడ్, అడెల్లి సారంగాపూర్ సర్పంచ్ లు దండు సాయన్న, కునేరు భూమన్న, మండల నాయకులు అయిర నారాయణ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రమణారెడ్డి, ధర్మాజీ రాజేందర్, అయిటి చందు,మాణిక్ రెడ్డి, లక్ష్మి నారాయణ, పాతని భూమేష్, ఉట్ల రాజేశ్వర్,ఓలత్రి నారాయణ రెడ్డి, జ్ఞానేశ్వర్, సుచరిత, రాజేశ్వర్ రావు, వేణు చందర్ రెడ్డి,కవిత, మాజీ డైరెక్టర్ లు గజానందు రావు, కత్తెర పాక భూమేష్, మార్కెట్ డైరెక్టర్ ప్రశాంత్, మిర్ద సాయన్న, ఎస్.కె సలీమ్,కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు

## కార్యకర్తలకు నాయకులకు ఉగాది పచ్చడి పంపిణీ చేసిన డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ వారితో కలిసి పాల్గొని ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకల దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పరభావ నూతన సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ తదనంతరం పార్టీ నాయకులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మేలవింపే మన జీవితం అని ఈ నూతన సంవత్సరంలో రైతులకు మంచి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. ప్రజలందరూ ఐక్యమత్యంతో ఈ పండుగ జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి ఆదిలాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగిల నర్సింగ్ ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామ రూపేష్ రెడ్డి కౌన్సిలర్లు చరణ్ గౌడ్ మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ గారు, కాంబ్లె మంగేష్ గారు, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వేముల నాగరాజుతొడసం దౌలత్ రావుగారు, గౌలి సంజయ్ సేవాదళ్ జిల్లా సెక్రెటరీ అప్సర్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ

జన్నారం : పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం జన్నారం మండల కేంద్రంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ముందుగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేద పండితులు మాసం రాజన్న పూజలు నిర్వహించారు. అనంతరం పచ్చడితోపాటు బూరెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పి సి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్, పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు గోలిచందు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ , మాజీ కో ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముత్యం రాజన్న, ఫౌండేషన్ సభ్యులు బీన వేణి గంగన్న యాదవ్, చింతల సతీష్, తిరుపతి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఒక కెమెరా 100 మంది సిబ్బందితో సమానం.

ప్రతి గ్రామం ఆదర్శంగా మరాలి
తలమడుగు మండలం కజ్జర్ల గ్రామం నందు 21 సీసీటీవీ కెమెరాల ప్రారంభం.
గంజాయికి దూరంగా, రోడ్డు భద్రత, మహిళల భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పాటించిన గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా నిలుస్తాయి.
నేరాలు జరగకుండా, జరిగిన నేరాలు తెలుసుకోవడానికి సిసిటీవీ కెమెరాల తోడ్పాటు.
ప్రతి గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పక్కన సర్పంచ్ నారాయణరెడ్డి దృశ్యం



అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ కు స్వాగతం పలుకుతున్న సర్పంచ్ నారాయణరెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఆధునిక కాలంలో నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో, పోలీసు వ్యవస్థకు తోడ్పడే విధంగా ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

"ఒక సీసీటీవీ కెమెరా 100 మంది సిబ్బందితో సమానం" అని పేర్కొంటూ, గ్రామ స్థాయిలో నిఘా వ్యవస్థను బలపరిచే దిశగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కీలకమని వివరించారు. ఈ సందర్భంగా తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామం నందు ఏర్పాటు చేసిన 21 సీసీటీవీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. మొదటగా గ్రామ ప్రజలు పెద్దలు జిల్లా ఎస్పీకి డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, చిన్నచిన్న నేరాలు, రోడ్డు ప్రమాదాలు వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించడానికి సీసీటీవీలు ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మహిళల భద్రత, రాత్రి వేళల్లో కదలికల పర్యవేక్షణ, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు వంటి అంశాల్లో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. సీసీటీవీ కెమెరాల వల్ల నేరాలు జరగకుండా ముందుగానే నిరోధించడమే కాకుండా, జరిగిన ఘటనలపై స్పష్టమైన ఆధారాలు లభించడం వల్ల విచారణ వేగవంతం అవుతుందని, నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని వివరించారు. ప్రతి గ్రామం గంజాయి రహితంగా ఉండటం, రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయడం, మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వంటి నాలుగు ముఖ్య అంశాలను పాటిస్తే ఆ గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా నిలుస్తాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ దిశగా గ్రామ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



హాజరైన ప్రజలు

ప్రభుత్వ యంత్రాంగం మరియు పోలీసు శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని, ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన పెంచుకోవాలని కోరారు. అదే కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆదర్శ యువ రైతులకు సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానించారు. కజ్జర్ల గ్రామ రామాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల నిర్వహించారు. ప్రజలందరికీ ఉగాది పండుగ సందర్భంగా తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, తలమడుగు ఎస్ఐ డి రాధిక, సర్పంచ్ ఎల్మా నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ అగ్గిమల్ల గంగన్న, గ్రామ పెద్ద చితలపెల్లి దేవరెడ్డి, అగ్రికల్చర్ ఏడి నర్సయ్య, నాయకులు అగ్గిమల్ల గణేష్, వర్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు

చట్టాన్ని ఎవరు కూడా చేతిలోకి తీసుకోవద్దు.
ఎలాంటి సమస్యలకైనా పోలీసులను సంప్రదించాలి.
మొదటిది : బలవంతంగా ఫోన్ లాక్కొని తనిఖీ చేసి దానికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు.
రెండవది: అమ్మాయిల ఫోటోలు వీడియోలు ఫోన్లో ఉన్నందున షీ టీం ఫిర్యాదుతో మరొక కేసు.
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు.




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాడిచేసిన కేసులో పలువురిపై నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని షాద్‌నగర్‌కు చెందిన తౌఫిక్ ఉల్లాఖాన్ వేదాంత్ అకాడమీ వద్ద ఉండగా, పట్టణానికి చెందిన బండారి సంతోష్, కార్తిక్, అక్షయ్‌తో పాటు మరికొంత మంది వ్యక్తులు అతని వద్దకు వెళ్లి యువతుల ఫోటోలు సెల్‌ఫోన్‌లో ఉన్నాయని ఫోన్ లాక్కున్నారు. అతనిపై చెయ్యి చేసుకున్నారు. దీంతో బాధితుడు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. ఇదిలా ఉండగా, తౌఫిఖ్ ఉల్లాఖాన్ ఫోన్‌లో అకాడమీ యువతుల ఫోటోలు ఉండడంతో, షీటీమ్ బృందానికి సమాచారం అందించారు. దీంతో షీటీమ్ బృందం సభ్యులు ఆయన ఫోన్‌ను తనిఖీ చేయగా, పలువురు యువతుల ఫోటోలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, ఏదైన ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువతులు, మహిళలకు సంబంధించిన ఫోటోలు వారికి తెలియకుండా తీయవద్దని, సెల్‌ఫోన్‌లో ఉంచవద్దని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# వెన్నెల డ్యాన్స్ అకాడమి ఉగాది సంబరాలు





నిర్మల్ జిల్లా మార్చ్ 19 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు ఘంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులను సత్కరించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలతో స్థానికులను ఆకట్టు కున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ప్రతి యేటా ఉగాది ఉత్సవాలు నిర్వహించడం హర్షనీయమన్నాడు. నిర్మల్ పట్టణంలోని మంచి డ్యాన్స్ అకాడమీగా, ఎంతో మందిని కళాకారులుగా తీర్చిదిద్దుతూ అందరి మన్నలను పొందుతున్నారన్నారు .

ఈ తెలుగు నూతన సంవత్సరంలో మరింత మంచి డ్యాన్స్ శిక్షణలు ఇస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రంలో కౌన్సిలర్ ఎస్పి రాజు, లక్కాకుల హరీష్, అడప పోశెట్టి కాంగ్రెస్ పార్టీ పట్టణధ్యక్షులు నాందేడపు చిన్ను, అడప పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు..

## కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ తో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి






ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ గారు,మాజీ డిసిసి అధ్యక్షులు సాజిత్ ఖాన్ గారు, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారు, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత గారు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు, ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ నాయకులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులకు ఖర్జూరం తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేయడం జరిగింది. రంజాన్ మాసం సామరస్యానికి సోదర భావానికి ప్రతిక అని ఈ సందర్భంగా ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి ఆదిలాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ ఎంఐఎం అధ్యక్షులు నజీర్ బోత్ మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరుణాకర్ తొడసం దౌలత్ రావు చిట్యాల గంగన్న గారుసంతోష్ కాడే సంతోష్ గ కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగాది పండుగ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానము దర్శించుకున్న అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనుష సతీష్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉగాది పండుగ పర్వదినాన ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో సుప్రభాత సేవలో పాల్గొని తిరుపతి వెంకటేశ్వర స్వామిని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ దంపతులు దర్శించుకోవడం జరిగింది. అదిలాబాద్ పట్టణ ప్రజలకు అష్టైశ్వర్యాలు , ఆరోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరడం జరిగింది.

# రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



చండూరు :అమృత్ తెలంగాణ: రైతు భరోసా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రిక అన్నారు. నవతెలంగాణతో ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునే రైతులు కొన్ని ముఖ్యమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. రైతు భరోసా దరఖాస్తు ఫారం, భూమి పాస్‌బుక్ జిరాక్స్ లేదా తహసీల్దార్ డిజిటల్ సంతకం చేసిన పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ తప్పనిసరిగా జతచేయాలని చెప్పారు. ఈ పత్రాలను కొలనుపాక రైతు వేదికలో సమర్పించవచ్చని పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 28 వరకు కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు, అలాగే ఇప్పటివరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినా రైతు భరోసాకు దరఖాస్తు చేయని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. అయితే.. గతంలో రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతుబంధు పొందుతున్న రైతులు తమ బ్యాంకు ఖాతాను మార్చుకోవాలనుకుంటే రైతు భరోసా దరఖాస్తు ఫారం నింపి సమర్పించవచ్చని వివరించారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీగా 25 మార్చి 2026ను నిర్ణయించినట్లు తెలిపారు. అర్హులైన రైతులు చివరి తేదీకి ముందే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్ ల కొరత లేదు..ప్రజలు గ్యాస్ కొరత పుకార్లను నమ్మవద్దు:జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. అన్ని గ్యాస్ ఏజెన్సీలలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకున్నవారికి నిర్ణీత సమయంలోపల సిలిండర్లను ప్రజలకు డోర్ డెలివరీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీ లతో సమావేశం నిర్వహించి, ప్రజలకు సరిపడినన్ని సిలిండర్లను సాఫీగా పంపిణీ చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు గ్యాస్ కొరత అని వస్తున్న అసత్య వార్తలను, పుకార్లను నమ్మవద్దని, సమస్యలు, సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1939 ను సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# నిరుద్యోగ భారతం




**అమృత్ తెలంగాణ**
**40 శాతం మంది యువ పట్టభద్రులకు ఉపాధి కరువు**
**శాశ్వత ఉద్యోగాలు దేశంలోని**
**అజీమ్ ప్రేమ్‌జీ వర్సిటీ నివేదిక**

బెంగళూరు : భారతదేశంలోని యువ పట్టభద్రుల్లో సుమారు 40 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం రూపొందించిన 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2026' నివేదిక ప్రకారం, గత నాలుగు దశాబ్దాలుగా ఈ గణాంకం మారకుండా కొనసాగుతోంది. 15 నుంచి 29ఏండ్ల వయస్సు గల పట్టభద్రుల్లో నిరుద్యోగం అధిక స్థాయిలో ఉందని ఈ నివేదిక వెల్లడించింది. 15 నుంచి 25 ఏండ్ల వయస్సు గల వారిలో సుమారు 40 శాతం మంది, 25 నుంచి 29 ఏండ్ల వయస్సు గల వారిలో 20 శాతం మంది ఉద్యోగాలను పొందలేకపోతున్నారు.

1983 నుంచి 2023 మధ్య కాలంలో పట్టభద్రుల నిరుద్యోగ శాతం 35 నుంచి 40 శాతం మధ్యే కొనసాగుతోందని నివేదించింది. పట్టభద్రులకు ఉద్యోగాలు లభించలేదు, శాశ్వత ఉద్యోగాలు పొందే వారి సంఖ్య చాలా తక్కువగా ఉందని కూడా ఈ నివేదిక. గత ఏడాది పట్టభద్రులైన యువకులలో దాదాపు సగం మంది ఏదో ఒక రూపంలో ఉపాధి పొందగలిగారు. కానీ జీతంతో కూడిన శాశ్వత ఉద్యోగాలను పొందిన వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. పట్టభద్రులలో కేవలం 7 శాతం మంది మాత్రమే ఏడాది లోపు జీతంతో కూడిన శాశ్వత ఉద్యోగాన్ని పొందగలుగుతున్నారు.

భవిష్యత్తులో పనిచేసే వయస్సు గల జనాభా తగ్గుదల

భారతదేశంలో పని చేసే వయస్సు గల జనాభా వాటా 2030 తర్వాత తగ్గడం ప్రారంభమవుతుందని ఈ నివేదిక సూచించింది. అదే సమయంలో, ఆర్థిక ఒత్తిళ్లు విద్యా విధానాలపై ప్రభావం చూపుతున్నాయని కూడా పేర్కొంది. విద్యను అభ్యసించే యువత వాటా 2017లో 38 శాతంగా ఉండగా, 2024 చివరి నాటికి అది 34 శాతం తగ్గింది. అలాగే, తమ కుటుంబాలకు ఆర్థిక అండగా నిలబడేందుకు చదువు మధ్యలో మానేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. తత్ఫలితంగా, 15 నుంచి 24 ఏండ్ల వయస్సు గల యువతలో చదువు మధ్యలో మానేస్తున్న వారి వాటా 2017లో 58 శాతంగా ఉండగా, 2023 నాటికి అది 72 శాతం పెరిగిందని నివేదిక.

దేశంలో కోవిడ్ అనంతర కాలంలో ఉపాధి అవకాశాలు పెరిగినప్పటికీ, ఆ వృద్ధిలో అధిక భాగం వ్యవసాయ రంగంలోనే నమోదైంది. 2021-22, 2023-24 మధ్య సృష్టించబడిన మొత్తం 83 మిలియన్ల ఉద్యోగాలలో, సుమారు 40 మిలియన్ల ఉద్యోగాలు వ్యవసాయ రంగానికి సంబంధించినవేనని నివేదికను అందించింది. గతంలో యువ కార్మికులు వ్యవసాయ రంగం నుంచి తయారీ, సేవా రంగాలకు మారేవారని, అయితే ఇటీవలి పోకడలు ఈ విధానంలో మార్పును సూచిస్తున్నాయని ఆ నివేదిక పేర్కొంది. పెరుగుతున్న విద్యా స్థాయిలకు, అందుబాటులో ఉన్న పరిమిత ఉపాధి అవకాశాలకు మధ్య పెరుగుతున్న అంతరాంతర ఈ ఫలితాలు దేశంలో ఎత్తిచూపుతున్నాయి.



అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక నిర్మల్ నిజాంబాద్ జిల్లాల ఇంచార్జ్ బ్యూరో కేఎల్ రాములు

# రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ పై బురద జల్లుతున్న బీజేపీ



చండూర్: అమృత్ తెలంగాణ: అమృత్ తెలంగాణ:ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 10 వార్డులలో పోటీ చేసి ఒక్క వార్డ్ గెలవకుండా, ఘోరంగా విఫలం చెంది, రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ పై బురద జల్లుతుందని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం స్థానిక అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన గొడవకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను కాంగ్రెస్ పార్టీపై రుద్దుతున్న బీజేపీ నాయకులారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. రిమాండ్ కు పంపబడ్డ 16 మందిలో 12 మంది బిఆర్ఎస్ నాయకులు ఉండగా కేవలం నలుగురు మాత్రమే కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారన్నారు. చండూరులో బీఆర్ఎస్- బీజేపీ నాయకులకు అక్రమ సంబంధం ఉండడంతో బిఆర్ఎస్ ను నిందించకుండా కేవలం కావాలనే కాంగ్రెస్ పార్టీ పైన బురద జల్లుతూ కాంగ్రెస్ గుండాలంటూ మాట్లాడుతున్నారన్నారు.కావాలనే కోమటిరెడ్డి బ్రదర్స్ కోడి బ్రదర్స్ పైన నిందలు మోపుతూ పిచ్చలవిడిగా అవాకులు చేస్తున్నారన్నారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో 12 విడతల్లో 1970 మందికి కంటి ఆపరేషన్ చేయించారని అందులో 400 కుటుంబాలకు పైగా బిజెపి కుటుంబాలే ఉన్నాయన్నారు. బీజేపీ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులు అన్నారు. డాక్టర్ జి.మనోహర్ రెడ్డి,నాగ వర్షిత్ రెడ్డి కూడా వస్తే వారికి కూడా కంటి ఆపరేషన్ చేయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. చండూరులో ఉండే ప్రశాంత వాతావరణన్ని బీజేపీ నాయకులు చెడగొడుతున్నారని బిజెపి నాయకులు రెచ్చగొడితే సహించేది లేదని త్వరలోనే అన్ని పార్టీల నాయకులను కూర్చోబెట్టి తిరిగి చండూరులో ప్రశాంత వాతావరణ నెలకొలుపుతామన్నారు.


డాక్టర్ జి.మనోహర్ రెడ్డి బీజేపీకి పట్టిన దరిద్రం: మాజీ సర్పంచ్ కోడిగిరిబాబు

డాక్టర్ జి మనోహర్ రెడ్డి నియోజకవర్గ బిజెపికి పట్టిన దరిద్రమని మాజీ సర్పంచి కోడిగిరిబాబు విమర్శించారు. ఆయనకు ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. బీజేపీ నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు అంచులకు వచ్చారు అని గుర్తు చేశారు. గొడవకు కారణమైన దోటి కిరణ్ ఓ ఇసుక వ్యాపారి అని తుమ్మలపల్లి లో జరిగిన చిల్లర పంచాయతీని గొడవలు దాకా తీసుకువచ్చి పార్టీలకు రుద్దాదని అన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి గొడవలో లేని వారిని కూడా రిమాండ్ పంపించారని తెలిపారు. ఎదుటి వర్గానికి కూడా దెబ్బలు తగిలాయని కానీ పోలీసులు వారి ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు. దళితుడి పైన దాడి జరిగితే కనీసం పోలీసులు పిటిషన్ కూడా తీసుకోలేదు అన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరగకపోతే త్వరలోనే చండూరు బంద్ కు పిలుపునిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కటకం రమేష్, వాసు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, భీమనపల్లి శేఖర్, ఐయితరాజు మల్లేష్, బ్రహ్మం, ఇరి వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి, లతీఫ్ ఖలీల్, జన్ను, వెంకన్న, దశరథ,ఐమద్, నాగరాజు,పందుల సత్యం, రవి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరులో నాయి బ్రాహ్మణ మహనీయుల క్యాలెండర్ ఆవిష్కరణ

మోటకొండూరు: అమృత్ తెలంగాణ:ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలోని నాయి బ్రాహ్మణ (మంగలి) మహనీయుల చరిత్ర, సేవలను స్మరించుకునే ఉద్దేశంతో రూపొందించిన నాయి బ్రాహ్మణ మహనీయుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ--శ్రీనివాస్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను రిటైర్డ్ తహసీల్దార్ వి. బాలరాజు ప్రత్యేకంగా ప్రచురించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు, సామాజిక ప్రతినిధులు ఈ క్యాలెండర్‌ను నాయి బ్రాహ్మణ సమాజ చరిత్ర, గౌరవం, సేవా సంప్రదాయాలను కొత్త తరానికి పరిచయం చేసే ఒక ప్రాముఖ్యమైన ప్రయత్నంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు జంపాల నాగచందర్ మాట్లాడుతూ, "భారతరత్న జననాయక్ కర్పూరి ఠాకూర్ వంటి మహనీయుల పేరు ప్రస్తావన లేకుండా నేటి సామాజిక చర్చలు పూర్తికావు. సమాజ గౌరవాన్ని నిలబెట్టిన మహనీయులను స్మరించుకోవడం, వారి సేవలను తరతరాలకు పరిచయం చేయడం మన అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ--శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నాయి బ్రాహ్మణ సమాజానికి చెందిన అనేక మంది మహనీయులు రాజకీయ, సామాజిక, విద్యా రంగాల్లో విశిష్ట సేవలు అందించారని తెలిపారు. భారతరత్న జననాయక్ కర్పూరి ఠాకూర్, ముత్తువేళ్ కరుణానిధి, ఎం. వీరప్ప మొయిలీ వంటి నాయకులు వివిధ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా సేవలందించి తమదైన ముద్ర వేశారని గుర్తుచేశారు.వారితో పాటు ఉద్యమాల ఉపాధ్యాయుడు సాంబశివరావు బహుజనులకు మార్గదర్శిగా నిలిచి, ఎన్నో ఉద్యమాలకు ఊపిరి అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని వారిని స్మరించుకున్నారు.


# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.




నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# శివ కార్తికేయన్ ఈ రేంజ్ కు వస్తాడనుకోలేదు: రెజీనా


ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది. అమ్మడు తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినా అవేమీ తనకు స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. రెజీనా తెలుగులో ఆఖరిగా కనిపించిన సినిమా నేనే నా. ఆ సినిమా తర్వాత రెజీనా మరో తెలుగు సినిమాలో కనిపించింది లేదు. టాలీవుడ్ లో అవకాశాలు రాకపోవడంతో అమ్మడు కోలీవుడ్‌కు షిఫ్ట్ అయిపోయింది. అక్కడ వరుస అవకాశాలందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది రెజీనా. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెజీనా అజిత్ తో కలిసి విడాముయార్చిలో స్క్రీన్ షేర్ చేసుకుంది అజిత్ కుమార్, త్రిష హీరో హీరోయిన్లుగా నటించిన విడాముయార్చి సినిమాలో అర్జున్ కీలక పాత్ర పోషించారు. అర్జున్‌కు జోడీగా రెజీనా



కనిపించనున్నట్టు తెలుస్తోంది. మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరకెక్కిన విడాముయార్చి ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో రెజీనా చాలా చురుగ్గా పాల్గొంటుంది. ఈ నేపథ్యంలో రెజీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శివ కార్తికేయన్ ఇంత పెద్ద హీరో అవుతాడని తాను అసలు అనుకోలేదని, తాను, శివ కలిసి కేడి బిల్లా కిల్లాడీ రంగా సినిమా చేసినట్టు, ఆ సినిమా రిలీజై 12 ఏళ్లవుతుందని రెజీనా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. శివ కార్తికేయన్ ఆ సినిమా టైమ్ లో ఎలా ఉన్నారో ఇప్పటికీ అలానే ఉన్నారని, ఆయనలో ఎలాంటి మార్పు లేదని, అలాంటప్పుడు ఆయన ఈ స్థాయి హీరో ఎలా అయ్యాడనేది తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, సినీ ఇండస్ట్రీలో అదంతా చాలా కష్టమని ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన శివ కార్తికేయన్ మనిషిగా మాత్రం ఏం మారలేదని ఆయన చాలా గొప్పోడని రెజీనా ఈ సందర్భంగా తెలిపింది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్‌స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ - ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై- బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ - ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com